17వ సూర్య వసంతంలోకి
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం | 12 డిసెంబర్ 2023 | పేజీలు : 8

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**– తహశిల్దార్ జి.కృష్ణ**


కూల్చివేతలు చేస్తున్న అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్/ఘట్‌కేసర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 11): ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని తహశిల్దార్ జి.కృష్ణ హెచ్చ రించారు. సోమవారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజి గూడలోని 3/1 సర్వేనంబర్‌లో దాదాపు 20 వరకు బేస్మెంట్లు, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సర్వే నంబర్ 257లో పలు నిర్మాణాలను పెద్ద ఎత్తున తహశిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో కలసి జేసిబి సహాయంతో కూల్చివేతుల చేపట్టారు. ఈ సందర్భంగా తహశిల్దార్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# కుటీర పరిశ్రమలకు మహిళలు ముందుకు రావాలి

- ప్రభుత్వ సబ్సిడీతో ఆర్థికసాధికారిత సాధించాలి
- గ్రామాల అభివృద్దే జడ్పి ధ్యేయం
- సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పారిశుధ్యానికి ప్రాధాన్యం
- విద్యావైద్యంలో మంచి ఫలితాలు రావాలి
- స్థాయి సంఘాల సమావేశాల్లో జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి
- జిల్లా అభివృద్ధికి సీఎంను కలవాలని సభ్యుల నిర్ణయం


స్థాయి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి.


జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి బోకే అందజేస్తున్న జడ్పీటీసీలు.

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్11)**: మహిళలు ఆర్థిక స్వహాలంభన కోసం కుటీర పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావాలని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే సబ్సిడీని తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. ఇందుకు జిల్లా పరిశ్రమల శాఖ మహిళలను చైతన్యం చేయాలని ఆ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన స్థాయిసంఘాల సమావేశాల్లో వివిధ శాఖలపై ఆమె జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మనది సీఎం సొంత జిల్లా అయినందున అందరి చూపు మన జిల్లాపై ఉంటుందని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంది పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకొని ఎక్కడి సమస్యలు అక్కడ పరి ష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు.

**★ సీఎంను కలుద్దాం...**

త్వరలో జడ్పిటీసీ, ఎంపీపీలు అందరం కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిల్లాకు నిధులు కేటాయించాలని కోరుదామని సభ్యులు అందరూ తీర్మానించారు. జిల్లా సాధారణ సమావేశానికి కూడా ఆహ్వానించాలని సభ్యులందరు సునీతారెడ్డిని కోరారు. సీఎం జిల్లా కాబట్టి ఎమ్మెల్యేలను కలుపుకొని త్వరలోనే సీఎంను కలుద్దామని నిర్ణయించారు. అప్పటిలోగా జిల్లాలో శాఖల వారిగా అవసరం అగు నిధులపై ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సునీతారెడ్డి సూచించారు. అనంతరం ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివద్ధి, రహదారులు, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా సంఘాల ఛైర్‌పర్సన్ల అధ్యక్షతన జరిగాయి. ముఖ్యంగా పదవ తరగతిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా ఇప్పటినుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలని విద్యాధికారినికి సూచించారు. వైద్యం విషయంలోనూ మంచి సేవలతో ప్రజల మన్ననలు పొందాలనున్నారు. ఎన్బీఎం కిందా ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు కట్టుకోవాలి, ఇప్పటికి మంజూరు చేసుకోవడానికి పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇరిగేషన్ ద్వారా తాండూరులో కాగ్నాపై ఐదు చెక్ డ్యాంల నిర్మాణం కోసం రూ.40 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించాలని సూచించారు. అలాగే జిల్లాలో పరిగి, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల్లో రుద్రారం, వికారాబాద్, కుల్కచర్ల, పరిగి, దోమ మండలాల్లో మంజూరైన విద్యుత్తు సబ్స్టేషన్లకు వెంటనే రెవెన్యూ మిగతా 3లో

## బిటెక్ విద్యార్ధిని కొట్టి చంపేశారు

### రోడ్డు ప్రమాదంతో ప్రారంభమైన గొడవ ప్రాణం తీసింది


అభిషేక్ రెడ్డి (ఫైల్ ఫోటో)

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11): బీటెక్ చదువుతున్న విద్యార్థినిని కొట్టి చంపేసిన ఘనట వికారాబాద్ పట్టణం కొత్తగడి సమీపంలో చోటు చేసుకుంది. సీఐ వివరాల ప్రకారం... మోమి న్పేట్ మండలం మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన అభిషేక్ రెడ్డి (22): ఆదివారం రాత్రి తన స్కూటీ నెంబర్ టీఎస్ 34 ఎఫ్ 15 97 గలదానిపై వికారాబాద్ నుండి తన స్వ గ్రామానికి వెళ్తున్నాడు. వికారా బాద్ కొత్తగడి పెట్రోల్ బంకు దాటిన తర్వాత ఎదురుగా ఒక కొత్త స్పెండర్ మోటారుసైకిల్‌పై రామ్నాథ్ గుడిపల్లి గ్రామానికి చెందిన చాకలి ప్రవీణ్ తన భార్యను ఎక్కించుకొని అతివేగముగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అభిషేక్ రెడ్డి స్కూటీకి డీ కొట్టడాడు. ఆ ప్రమాదంలో ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. అట్టి విషయంలో అతిఆవేశంతో ప్రవీణ్, అతని తమ్ముడు చాకలి నరేష్ మరి కొందరు స్నేహితులు కలిసి అభిషేక్ రెడ్డిపై ఇష్టానుసారంగా దాడి చేశారు.

అంతకు ఆగకుండా ఒక పెద్ద రాయి తీసుకుని అభిషేక్ రెడ్డి ఎదపై ఎత్తివేయగ అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు స్పందించి అభిషేక్ రెడ్డికి చికిత్స నిమిత్తం వికారాబాద్‌లోని ఈశా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.. అక్కడి నుండి యశోద హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ డాక్టర్లు చూసి అభిషేఖ్ రెడ్డి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ మేరకు తండ్రి ఫిర్యాదు చేయగా పరిశోధన చేసి బాధ్యులపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని సీఐ శ్రీను తెలిపారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా

# వరి ధాన్యం, పత్తి కొనుగోలు నిర్వహించాలి

- ప్రజావాణిలో ఫిర్యాదులను త్వరతగతిన పరిష్కరించాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- ప్రజావాణికి 105 ఫిర్యాదులు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్11):రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాలు, సూచనల మేరకు అధికారులు పనిచేయాలన్నారు. రైతులకు పాసు పుస్తకాలు లేనట్లయితే వ్యవసాయ అధికారుల ధృవీకరణ పత్రాలను పరిగణలోకి తీసుకుని వరి ధాన్యం, మిగతా 3లో

# శివేచ్ఛతోనే ఇంతటి గోశాల నిర్మాణం సాధ్యమైంది

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద







కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : శివేచ్ఛ లేనిదే చీమైనా కుట్టదనే నానుడిని నిజం చేస్తూ మూగజీవాలకు గూడును కల్పించాలనే సదుద్దేశంతో గోశాలను నిర్మించడం కచ్చితంగా శివెచ్ఛనేనని ఎమ్మెల్యే కేపీ. వివేకానందపేర్కొన్నారు. సోమవారం 130 సుభాష్ నగర్ డివిజన్ శివాలయ నగర్ లోని ఉమామహేశ్వర ఆలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద కార్తీక సోమవార ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గోశాలను ఆలయ వ్యవస్థాపకులు ముద్దాపురం మదన్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సూరారం శివాలయ నగర్ ఉమామహేశ్వర ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, సుభాష్, రాము, డివిజన్ కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్ధించడం విచారకరం

## జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 ని బిజెపి ప్రభుత్వం రద్దు చేయడాన్ని సుప్రీం కోర్టు సమర్ధించడం విచారకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్, కే . నారాయణ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థను బద్దలు కొట్టే 370 ఆర్టికల్ ను రద్దు చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్ధిం చడం ప్రమాదకర చర్య అని అన్నారు. సుప్రీంకోర్టు సమర్ధించడం అంటే బిజెపి దుష్ట విధానాన్ని సమర్ధించడమే అవుతుందని నారాయణన్నారు. ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ వ్యతిరేక చర్య మాత్రమే గాక జమ్మూ కాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన హామీల ఉల్లంఘన అని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేయడం లౌకిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడమేనని, సుప్రీంకోర్టు అయినా దీనిని కాపాడుతుందని అనుకున్నానని, కోర్టు కూడా కాపాడలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను కాపాడాలి... సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా..దేశ సమగ్రతను కాపాడడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమై దేశ సమగ్రతను కాపాడడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా పేర్కొన్నారు. ఆర్టికల్ 370 నీ కాపాడి దేశ సమగ్రత, సమైక్యత లౌకిక వ్యవస్థను కాపాడాలని అన్నారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల ఆదాయానికి గండి

## తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ ఆందోళన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్ల ఆదాయానికి గండి కొడుతుందని, గత రెండు రోజుల్లో బేరాలులేక ఆదాయం తగ్గి ఆటో డ్రైవర్ల కొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ ఆందోళన వ్యక్తం చేసింది. హిమాయత్ నగర్లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ అత్యవసర సమావేశం జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం (ఏఐటీయూసీ) అధ్యక్షతన జరిగింది. జేఏసీ కో-కన్వీనర్ లు వి. కిరణ్ (ఐ.ఎఫ్.టి.యు), బి. శ్రీకాంత్ (సి.ఐ.టి.యు), జి. మల్లేష్ గౌడ్ (ఐ.ఎన్.టి.యు.సి), సిహెచ్ బాల నరసింహ (బి.ఆర్.టి.యు), ఎండి. అమానుల్లా ఖాన్, ఎంఎ సలీం (ఆటో జేఏసీ), మీర్జా రఫాత్ బైగ్ (ఆటో ఓనర్స్ అసోసియేషన్) తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకటేశం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో వంద శతం ఇంధన చార్జిలు, రవాణా టాక్స్ లు పెరిగిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆటో మీటర్ చార్జీలు పెంచకుండా ఆటో డ్రైవర్ల బ్రతుకులను అధోగతి పలు చేసిందని ఆరోపించారు. రవాణారంగా కార్మికుల సమస్యలను విస్మరించినందుకే కెసిఆర్ సర్కార్ ను చిత్తుగా ఓడించామని అన్నారు. ఆటో డ్రైవర్లకు నష్టం జరిగిన ప్రజలకు మేలు చేసే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని జేఏసీ తరఫున స్వాగతిస్తున్నామని అయన ప్రకటించారు. పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం వల్ల ఆటో డ్రైవర్లు ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, ఈ సమస్యల కారణంగా చాలా మంది డ్రైవర్లు అద్దె చెల్లించలేక, రుణాలు చెల్లించలేక, తమ పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ తమ మానిఫెస్టోలో ఇచ్చిన హామీలమేరకు రవాణారంగా కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి, అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలను అందజేయాలని అలాగే 100 శాతం పెరిగిన ఇంధన, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా తక్షణమే ఆటో మీటర్ చార్జీలు పెంచాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ను బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కొంరెల్లి బాబు, ప్రధాన కార్యదర్శి సిహెచ్. జంగయ్య, గౌరవ అధ్యక్షులు ఎండి. ఒమర్ ఖాన్, సంయుక్త కార్యదర్శి ఎస్కె లతీఫ్, జేఏసీ నగర నేతలు ఏం. శ్రీను, వి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: యాఖుత్ పురా నియోజకవర్గంలోని డ్రైనేజ్ మరియు మంచినీటి వాటర్ లైన్ కలయిక వలన కలశం అవుతున్న నీరు. ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీ రోడ్ నెంబర్ 14 లో డ్రైనేజ్ నీటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి 2.80 లక్షల వ్యయంతో డ్రైనేజ్ పనులను ప్రారంభించడం జరిగింది.కార్పొరేటర్ డ్రైనేజ్ పనులను నాణ్యతమైన ప్రణాళికతో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నాయక్,బాలు నాయక్,సురేష్,రమేష్,పవన్, సిద్ధు,శాంతి బాయ్,శ్రీను బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కాలనీ వాసులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డిని హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల వాసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సింగిరెడ్డి మల్లేశ్వరి . దత్తాత్రయ్య కాలనీ వెంకటేష్ రెడ్డి, పద్మాలయ కాలనీ నర్సింలు, శంకర్ నగర్ కాలనీ మాగసిటీ స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, శుభోదయ నగర్ కాలనీ పుట్టా శ్రీరాములు, లేడీస్ ఉష, అరుణ, పద్మ, శిరీష తదితరులు ఉన్నారు.

# పడుకునేందుకు కాట్స్ లేక కష్టాలు పడుతున్నాం

## నిజాం కళాశాల విద్యార్థినుల ఆందోళన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజాం కళాశాలకు చెందిన విద్యార్థినులహాస్టల్లో కాట్స్ లేక తాము ఇబ్బందులు పడు తున్నామని డిగ్రీ విద్యార్థినులు సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ తమ సమస్యను ప్రిన్సిపాల్ , ప్రొఫెసర్ బీమా పరిశీలనకు తీసుకెళితే వెటకారంగా మాట్లాడుతున్నారని ఆవేదన చెందారు. హాస్టల్ లో సమస్య ఉన్నవాళ్లు తాజ్మహల్ హోటల్లో ఉండండి అంటూ మాట్లాడుతున్నారని వాపోయారు. తాము రెండు బెడ్లపై ముగ్గురు నుంచి నలుగురం పడుకుంటున్నామని వెల్లడించారు. సౌకర్యాలు కల్పించ లేనప్పుడు అడ్మిషన్స్ ఎందుకు నిర్వహించాలని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇదే సమయంలో కళాశాలలో అవినీతి జరిగిందంటూ పలువురు విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలను బైకాట్ చేశారు. ప్రిన్సిపాల్ ఛాంబర్ ముందు ఆందోళనకు ఉపక్రమించడంతో అబిడ్స్ పోలీసులు విద్యార్థులతో మాట్లాడి విరమింప చేశారు. కళాశాలలో ఇంత గందరగోళం జరుగుతున్న ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడం కోస మెరువుగా చెప్పవచ్చు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోలు నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

పత్తి కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, హరితహారం, నర్సరీ పనులు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా మంజూరు అయిన పనులు, కొనసాగుతున్న పనుల విషయాలను సంబంధిత నియోజకవర్గాల శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లాలని సిపిఓ కు సూచించారు. పంచాయత్ రాజ్, ఆర్ అండ్ బి ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై ఎమ్మెల్యేలకు సమాచారం ఉండాలని ఆయన తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఎన్నికల ప్రక్రియకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. జిల్లాలో అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆయన ఆదేశించారు. ధారూర్‌లో జాతర ముగిసినందున పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. పరిగిలో నిర్వహించే ఇస్తమా కార్యక్రమా నికి సంబంధించి పనులు మొదలు పెట్టాలని తెలిపారు.ప్రజావాణిలో 105 అర్జీలు రాగా వాటిని



ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన రియలెస్టేట్ వ్యాపారులు

- తాము ఎదురుకుంటున్న సమస్యలను తీర్చండి
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని సోమవారం నాడు తాండూరు పట్టణానికి చెందిన కొందరు రియలెస్టేట్ వ్యాపారులు కలిసి తాము ఎదురుకుంటున్న సమస్యలను వివరించారు.అంతకు ముందు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని గజమాలతో పెద్ద ఎత్తున సన్మానించారు. తాండూరు ప్రాంతంలోని రియలెస్టేట్ వ్యాపారులు వివిధ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, న్యాయబద్ధంగా వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. భూముల లావాదేవీల్లో కొన్ని ఇబ్బందులు రావడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడం తోపాటు ప్లాట్లు, భూములు కొనుగోలు చేసేవారు,అమ్మకాలు జరిపేవారు కొన్ని ఇబ్బందులు పడుతున్నారని, అన్ని సమస్యలను క్లియర్ చేస్తే అందరికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ని కోరారు.వ్యాపారులు చెప్పిన విషయాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పూర్తి వివరాలు తెలుసుకొని సానుకూలంగా స్పందించారు. దింతో వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో రియలెస్టేట్ వ్యాపారులు:



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రియలెస్టేట్ వ్యాపారులు

గౌరీరాములు(సాయిపూర్), అబ్దుల్లా, లక్ష్మయ్య, నిత్యానంద్, శ్రీనివాస్ రెడ్డి, విఠల్ నాయక్, ఇరాలాల్, నారాబాల్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:డాక్టర్ సంపత్ కుమార్, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కోటిపల్లిలో ఘనంగా అయ్యప్ప పూజ

★ హాజరైన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



అయ్యప్ప పూజా కార్యక్రమానికి హాజరై సర్పంచ్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే

కోటపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః కోటపల్లి మండల కేంద్రంలోని సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బందయ్యల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. పూజా కార్యక్రమానికి పక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప మాల ధారణ వేసిన స్వాములు హాజరై అయ్యప్ప మంత్రోచ్ఛారణతో భజనలు నిర్వహించారు. రెండు గంటల పాటు సాగిన అయ్యప్ప పూజ కార్యక్రమంతో కాలనీ అంతా అయ్యప్ప నామస్మరణలతో భక్తి పరవశంతొా అలముకుంది. అనంతరం అన్నదానం నిర్వహించారు.- మాజీ సర్పంచ్ సదానందం ను పరామర్శించిన ఎమ్మెల్యే కోట్పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సదానందం గత కొంతకాలంగా కాలికి తగిలిన గాయంతో బడ బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోమవారం సదానందం నివాసానికి చేరుకొని పరామర్శించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెనుక కోటిపల్లికి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



మాజీ సర్పంచ్ సదానందంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

# పాంబండపై ఘనంగా లక్షబిల్వార్చన కార్యక్రమం



ఆలయంలో ముస్తాబైన స్వామి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః కార్తీక మాసం చివరి సోమవారం రోజు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్, దేవాలయ చైర్మన్ నర్సమ్మరాములు తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ సమీపంలో ఉన్న పాంబండ రామలింగేశ్వర స్వామికి లక్షబిల్వార్చన కార్యక్రమం సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాంబండపై ప్రతి సంవత్సరం కార్తీక మాసం చివరి సోమవారం లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని స్వామివారి సన్నిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్షబిల్వార్చన కార్యక్రమానికి భక్తులు పాల్గొంటు న్నారని, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కాగా మండల పరిధిలోని వివిద గ్రామాలకు చెందిన భక్తులతో పాటు వివిద ప్రాంతాలకు చెందిన భక్తులు లక్షబిల్వార్యాన కార్యక్రమంలో పాల్గొనగా పాంబండ దేవాలయ పూజారి పాండు మంత్రోచ్ఛారణతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి లక్షబిల్వపత్రాలతో అర్చన చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



పూజా నిర్వహిస్తున్న భక్తులు.

# జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు

★జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (డిసెంబర్11)ః జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు ఆకతీయిలా చేత ఏదైనా ఇబ్బందులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్‌పై షీ టీమ్‌లు, కళజాత బృందాల ద్వారా అవ గాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి జిల్లాలోని విధ్యార్థులకు, బాలికలకు, మహి ళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.జిల్లాలో నిరం తరం షీ టీమ్ అధికారులు హాట్ స్పాట్స్‌లు, రైల్వే స్టేషన్‌లు, బస్ స్టేషన్‌లు ముఖ్యమైన చౌరస్తాలలో మఫ్టీ డ్రస్‌లో ఉండి నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. ఇంకా ఎక్కడైనా ఆకతాయిలు బాలికలు, విధ్యార్థులను ఇబ్బంది పెడితే జిల్లా షీ టీమ్ అధికారులకు సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.మహిళలు, బాలికలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రత కు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా షీ టీమ్ అధికారిని ఇన్స్పెక్టర్ ప్రమీలను నేరుగా సంప్రదించడానికి 8712670063 నెంబర్‌ను కాల్ చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# కుటీర పరిశ్రమలకు మహిళలు ముందుకు రావాలి

మొదటి పేజి తరువాయి

అధికారులు భూములు కేటాయించాలని అధికారులకు సూచించారు. ఎస్బీఎం కింద వ్యక్తిగత మరుగుదొడ్లకోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అన్నీ సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యాధికారులు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పోషక ఆహారం అందాలని సూచించారు. గర్భిణీ మహిళలు భలవర్ధకమైన ఆహారం తీసుకునేల వారికి సూచనలు ఇవ్వాలని, న్యూట్రీషన్ కిట్లు గర్భిణీ లకు అందరికి అందించాలన్నారు. అంతకు ముందు మహిళాశిశు, సాంఘీక సంక్షేమ శాఖలపై ఆ సంఘాల అధ్యక్షతన సమీక్ష చేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమం, వెనుకబడిన తరగతులు, మైనారిటీ, యువజన సర్వీసులు, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ విభాగాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి మాట్లాడుతూ... ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. రానున్న స్థాయి సంఘాల సమావేశానికి వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ స్థాయీ సంఘం ఛైర్మన్ విజయ్ కుమార్, సాంఘీక సంక్షేమ స్థాయి సంఘం చైర్ పర్సన్ అరుణదేశ్, మహిళా శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర పర్సన్ సుజాత, జడ్పి సీఈఓ జానకీ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుభాషిణి, జడ్పిటీసీ సభ్యులు మహిపాల్, ధారాసింగ్, హరిప్రియ, నాగరాణీ, సంతోష, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, మేఘమాల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

★ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ఃఅనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో అనుమతి లేకుండా ఇళ్లను నిర్మిస్తున్న పలువురికి గ్రామ పంచాయతీ ద్వారా నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల్కచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టరాదని అన్నారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన మురుగునీటి కాల్వలపై నిర్మాణాలు చేయరాదని అన్నారు. రోడ్డుకు 50పీట్ల దూరంలో డబ్బాలు గ్రామ పంచాయతీ అనుమతిలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమించే వారిపై గ్రామ పంచాయతీ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమణించి గ్రామ పంచాయతీకి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది. పాల్గొన్నారు.

## కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా
# కాంగ్రెస్ నాయకులు నాదం గౌడ్ ఏకగ్రీవం

- పీర్జాదిగూడ కౌండిన్య గౌడ సంఘం ఎన్నిక ఏకగ్రీవం
- అధ్యక్షులు నాదం గౌడ్‌కి పలువురి శుభాకాంక్షలు, ఘన సన్మానం



పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని కౌండిన్య గౌడ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కౌండిన్య గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు వేముల కేశవ నాదం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాదం గౌడ్ మాట్లాడుతూ.. మేడిపల్లి మండల పరిధిలోని కౌండిన్య గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యులను పలు పార్టీల నాయకులు, కార్పొరేషన్ కమిషనర్ ,అధికారులతో కలిసిపోయి గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇంత పెద్ద బాధ్యతను నా మీద ఉంచి నమ్మకంతో నా మీద పెట్టిన బాధ్యతను కాపాడుకుంటూ అభివృద్ధి కోసం పాటుపడతానని ధీమా వ్యక్తం చేశారు. మేడిపల్లి మండల పరిధిలో కౌండిన్య గౌడ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. ఏ ఒక్క గౌడ సభ్యులకు అన్యాయం జరగకుండా చూస్తానని, మనకు ఉన్నటువంటి హక్కులను కాపాడే విధంగా నా పూర్తిస్థాయి ప్రయత్నం ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ప్రజాపాలన కొనసాగిస్తున్న సందర్భంగా వారికి, వారి మంత్రివర్గానికి, ప్రభుత్వానికి, నూతన శాసనసభ్యులకు పత్రిక ముఖంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పీర్జాదిగూడ కౌండిన్య గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేముల నాధం గౌడ్, ఉపాధ్యక్షులుగా పలుసం శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రంగ నాగభూషణం గౌడ్, సహాయ కార్యదర్శిగా కోటి లక్ష్మణ్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా ఎరుకల విజయ్ కుమార్ గౌడ్, కోశయాధికారిగా బత్తుల సత్యనారాయణ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా భాస్కర్ గౌడ్, రమేష్ గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా లోడే చంద్రయ్య గౌడ్, సలహాదారులుగా పల్లె మైసయ్య గౌడ్, బత్తిని ముత్యాలు గౌడ్, పల్లె అమృత గౌడ్, పల్లె మల్లేశం గౌడ్, బి బాలరాజు గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా నియమించబడ్డారని ఎన్నికల అధికారులు తెలిపారు.

# ఫలించిన తండా వాసుల నిరీక్షణ

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11): బషీరా బాద్ మండలం పరిధిలోని పర్శనాయక్ తాండ నుండి తౌర్య నాయక్ తండ వరకు వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ గురించి కొన్ని సంవత్సరాలుగా తాండవాసులు ఇబ్బంది గురవుతున్నారు. అంబులె న్స్ గానీ ఆటోలు గానీ ఇతర పెద్ద వాహనాలు వెళ్లకుండా ఉండేది. రోడ్డు విస్తరణ గురించి ఇబ్బంది పడుతూనే ఉన్నారు. పర్సన్ నాయక్ తండా సమీపంలో సురేష్ రెడ్డి పొలంలో నుంచి తండాకు రొడ్ మార్గం పనులు చేస్తుండగా విషయం తెలుసుకున్న సురేష్ రెడ్డి హుటా హుటిన తన పొలానికి చేరుకొని వెంటనే పనులు ఆపేయండి లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాండవాసులకు రోడ్డు వేసే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకై సురేష్ రెడ్డి వెళ్లగా విషయం తెలుసుకున్న పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,తండావాసులతోపాటు భూ యజమాని సురేష్ రెడ్డితో చర్చలు జరిపి



తాండవాసులకు ఇబ్బంది లేకుండా భూ యజమానికి నష్టం జరగకుండా చర్చలు ఫలించి అనంతరం సమస్యకు భూ యజమాని పరిష్కారం చూపారు. ఇరు తాండవాసులు భూ యజమాని అయిన సురేష్ రెడ్డికి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోపాల్, శివ, చందర్, రవి తదతరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ
## ఖరీఫ్ సీజన్ పత్తి సేకరణ సిసిఐ ద్వారా నిర్వహించడం జరుగుతుంది

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- పూడూరులో సాయిబాబా జిన్నింగ్ మిల్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



జిన్నింగ్ మిల్లులో పత్తి తేమ శాతన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

పూడూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్11)ఃరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డ ఖరీఫ్ సీజన్ పత్తి సేకరణ సిసిఐ ద్వారా నిర్వహించడం జరుగుతుంద ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. సోమవారం ఆయన పూడూ రు మం డలంలోని సాయిబాబా జిన్నింగ్ మిల్‌లో నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని, వాటికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలకు వెంటనే జమ చేయాలని సూచించారు. జిల్లాలోని తాండూరులో 3, పరిగిలో 3, వికారాబాద్‌లో 3, కోటిపల్లిలో 2, ధారూర్‌లో 1, మార్పల్లిలో 1 చొప్పున మొత్తం 13 కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలును కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇప్పటి వరకు 1613 మంది రైతుల నుండి 32,61,440 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.రైతులు పత్తిని కోసిన వెంటనే మిల్లులకు తరలించకుండా ముందుగా ఆరబెట్టి 8 శాతం తేమతో తీసుకొచ్చినట్లయితే మద్దతు ధర రూ. 7,020/- లభిస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ సెక్రటరీ పసియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



పత్తిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

## దిర్సంపల్లి శిఖం భూమి కబ్జా నుండి తహిల్దార్‌కు
# వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫిర్యాదు



దోమ,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11)ః దోమ మండల పరిధిలో ని దిర్సంపల్లి చెరువు శిఖం భూమిని కాపాడాలని, కబ్జాదారుల నుండి విడిపించాలని, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నేడు దోమ సోమవారం ప్రజా వాణిలో మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ పురుషోత్తం కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు హెచ్. సత్యయ్య మాట్లాడుతూ... దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 47లో ఆరు ఎకరాల ఐదు గుంటల శిఖం భూమి గ్రామానికి సంభందించిన వ్యక్తి అక్రమంగా ఖాస్తు చేస్తున్నారని, ఇంతకు ముందు విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ చేపట్టిన సర్వేలో ఇట్టి భూమి ప్రభుత్వ భూమి అని నిర్ధారించి హద్దులు ఏర్పాటు చేసి, కాలువ కూడా తీయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ శిఖం భూమిపై తన ఇష్టానుసానంగా వ్యవహారిస్తున్నాడని, మండల తహసీల్దార్ దరఖాస్తును పరిశీలించి, పునః సర్వే నిర్వహించి సదరు వ్యక్తిపై తగిన చర్య తీసుకోని శిఖం భూమిలో ఉన్న బోరులను స్వాధీనపరు చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రఘురాం, సిహెచ్. సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



అభిషేకాలు చేస్తున్న అయ్యప్ప స్వాములు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కొలువైన హరిహర నాథుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో అయ్యప్ప భక్తులు ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు గురు స్వాములు ఈశ్వరయ్య , సతీష్ కుమా ర్, వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి నిర్వహించారు. ఈ సంద ర్భంగా అయ్యప్ప కొండ అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగింది. పూజ కార్య క్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అనంతరం కుమార్ గురు స్వామి అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గిరిజన నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న గిరిజన నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః

పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రామ్మోహన్ రెడ్డి భారీ విజయం సాధించడంతో సోమవారం కుల్కచర్ల మండలం గిరిజన నాయకులు పరిగి తన నివాసంలో రామ్మోహన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ.. కుల్కచర్ల మండలంలో గిరిజనుల సంఖ్య ఎక్కువగా ఉందని గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, శివరాం నాయక్, సతీష్ నాయక్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఆర్థిక కష్టం...

● బిఎస్సి హార్టికల్చర్ ప్రవేశ పరీక్షలో స్టేట్ సెకండ్ ర్యాంక్ ● చెల్లాపూర్ విద్యార్థిని ప్రతిభ ● కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగింపు ● దాతల కోసం ఎదురుచూపు



కూలీ పనులు చేస్తున్న విద్యార్థిని సూర్య.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః చదువుల తల్లికి చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. కుటుంబ పరిస్థితులు కూలీ పనికి వెళ్లేలా చేస్తున్నాయి. కుటుంబం గడవని స్థితిలో పొలం బాట పట్టింది. కుటుంబానికి తోడుగా వ్యవసాయ పనులు చేస్తూ కాలం వెళ్లదీస్తోంది. దాతలు చేయూతనిస్తే చదువుకుంటానని ఆశగా ఎదురుచూస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కుల్కచర్ల మండల పరిధిలోని చేల్లాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి, ఓగాలయ్యకు నాలుగురు సంతానం రెండవ కుమార్తె సూర్య బీఎస్సీ-హార్టికల్చర్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. ఆదిలాబాద్ ఉద్యాన పాల్ టెక్నిక్ కళాశాలలో రెండు సంవత్సరాలు డిప్లమో కోర్స్ పూర్తి చేశారు. డిప్లొమా కోర్సులో కూడా కాలేజ్ టాపర్‌గా నిలిచారు. నవంబర్ 25 న జరిగిన బీఎస్సీ-హార్టికల్చర్ ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్ష పరీక్షలో రాశారు. ఈనెల 5నా విడుదలైన ఫలి తాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. విద్యార్థి సూర్యను ఉద్యాన పాల్ టెక్నిక్ కళాశాల ప్రిన్సి పల్, సిబ్బంది, నాయకు లు, గ్రామస్తులు అభినందించారు.



డిప్లమో కోర్సులో కాలేజ్ టాపర్‌గా బహుమానం అందుకుంటున్న ఫోటో.

★ ఉన్నత చదువుల కోసం దాతల కొరకు ఎదురుచూపు..

బీఎస్సీ-హార్టికల్చర్ చదువుకోవడానికి సౌకర్యం కోసం కళాశాల వారు ఏర్పాటు చేసిన వసతి గృహంలో సంవత్సరానికి, వేల రూపాయలు ఫీజులు చెలించలన్నరు. అంతే కాకుండా కాలేజీకి సంబంధించిన ఫీజులకు, సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులకు వేల రూపాయలు చెల్లించామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం ఈ ఫీజులు చెల్లించడానికి అప్పులు చేసి తన కూతురు చదివించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్నత చదువులు కోసం దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటున్నారు.



విద్యార్థిని సూర్య

# 14న కొడంగల్ అభివృద్ధిపై సమావేశం



విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 11): ఈ నెల 14న కొడంగల్ అభివృద్ధి, భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలపై మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం కొడంగల్ అభివృద్ధిపై అన్నీ శాఖల అధికారులతో ఈ నెల 14న స్థానిక శ్రీ మంజునాథ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి అన్నీ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్, సయ్యద్ మునీర్ పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో అధికారులకు స్వీట్లు పంపిణీ



తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులకు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 11): కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎ.రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంతో కాంగ్రెస్ నాయకులు అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ నాయకులు పాండునాయక్ తదితరులు స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గతంలో కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎవరి కీ కనీసం మంత్రి పదవీ కూడ దక్కలేదని, ఇప్పుడు ఏకంగా సీఎం పదవీ వరించ డంతో అన్నీ వర్గాల ప్రజలు, పార్టీలకతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలి

● ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై జవాబు దారి తనం ఉండాలి
● ప్రజావాణి కి (53) అర్జీలు
● మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని,ఫిర్యాదులపై జవాబు దారి తనంతో అధికారులు వ్యవహరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ సమస్యల పై పిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి ప్రజల వద్ద నుండి (53) ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారుకు మేలు కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఫిర్యాదు దారుకు ఫిర్యాదు పరిష్కారం అయింది లేనిది స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్‌లో అప్లోడ్ చేయడంతో పాటు అర్జీదారులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా అధికారులు సైతం ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు వ్యయ ప్రయసాలకోర్చి ప్రజావాణికి పలు సమస్యలపై వస్తారని,కనుకప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కి సంబందిత అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతం, అధికారులు

## పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలి

★ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(డిసెంబర్11): పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. పరిగి ఎమ్మెల్యేగా విజయం సాధించిన రామ్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి హర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో పూలదండలతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,సీనియర్ నాయకులు కనకం మొగులయ్య,మాజీ సర్పంచ్ జోగువెంకటయ్యగౌడ్,పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని సన్మానించిన పెద్దేముల్ నాయకులు



ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(డిసెంబర్11)ఃతాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని సోమవారం పెద్దేముల్ కాంగ్రెస్ నాయకులు పూలదండలు,శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....తాండూరు నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,నా గెలుపుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని, మి నమ్మకాన్ని వమ్ము చేయను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ధారా సింగ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభా రాణి,నేతలు అడ్వకేట్ ఎల్లా రెడ్డి,యువ నేత మహిపాల్ రెడ్డి,ఎర్ర బాలప్పా, ఆనందం,డివైనర్సింహులు,బుజ్జమ్మ, పెంటప్ప,కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 7 ధరఖాస్తులు

### దోమ మండల తహసిల్దార్ ఏస్.పురుషోత్తం




దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11)ః దోమ మండల తహసిల్దార్ కార్యాలయంలో యథా విధంగా ప్రజా సమస్యల పరిష్కరించటం కొరకై సోమవారం నాడు దోమ మండల తహసీల్దార్ ఎస్. పురుషోత్తం ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ.. ప్రజా వాణిలో ఏడు దరఖాస్తులు రాగా అందులో మూడు ధరణి, రెండు శిఖం, రెండు విరాసత్ దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అనంతరం దరఖాస్తులను పరిశీలించిప్రజల సమస్య పరిష్కరిస్తామని దోమ మండల తహసీల్దార్ ఎస్. పురుషోత్తం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ నర్సిములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.సుదర్శన్, కార్యాలయ సిబ్బంది,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లో కూడా మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలి

## తెలంగాణ డీఎంఈ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 11, 2023: మారుమూల ప్రాంతాల్లో కూడా మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ డీఎంఈ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ (ఐపీఎస్) – తెలంగాణ స్టేట్ బ్రాంచ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రీ, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 'మానసిక సేవలను స్థాపించడం' అనే థీమ్‌తో 9వ మిడ్ టర్మ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ డీఎంఈ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి ప్రారంభించారు.గౌరవ అతిథిగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్,ఎర్రగడ్డ మెడికల్ సూపరింటెండెంట్, తెలంగాణ మెంటల్ హెల్త్ అథారిటీ సీఈవో డాక్టర్ ఉమా శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌లో అద్భుతమైన సూచనలు అందించే చర్చలు జరుగుతాయన్న నమ్మకం ఉందన్నారు. ఈ రంగంలో నిపుణులు వచ్చారని, మన దేశంలో ఉన్న పరిమితులు, మనో రోగ చికిత్స సేవలు తెలుసని తెలిపారు. ఈ రంగంలో అర్హత కలిగిన నిపుణుల లభ్యత చాలా ముఖ్యమైన పరిమితుల్లో ఒకటన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బోధనా సంస్థలలో అటువంటి నిపుణులు ఎంతమంది ఉన్నారన్నదే ప్రశ్న అన్నారు. మానసిక వైద్యం వైద్య కళాశాలలకే పరిమితమైందన్నారు. అక్కడ కూడా పూర్తి స్థాయిలో లేదన్నారు. కేవలం ఎంసీఐ లేదా ఎన్ఎంసీ కోసం మాకు ఒక విభాగం ఉండేదన్నారు. ఈ వైద్య సంస్థలలో అవి నామమాత్రపు విభాగాలుగా ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం నుంచి వచ్చిన ఒత్తిడితో ఈ రోజు సుప్రీం కోర్టుతో సహా న్యాయ వేదికలు, దేశంలోని వివిధ ప్రాంతాలలో,ముఖ్యంగా సంస్థలలో మనోరోగ చికిత్స సేవలను అమలు చేయాలని పట్టుబడుతున్నాయని తెలిపారు. ఇకపై మనోరోగ చికిత్సను విస్మరించలేమన్నారు. మానసిక ఆరోగ్య చట్టం అమలుతో ప్రతి ఒక్కరూ దీనిని మరింత శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయడం తప్పనిసరి అవుతుందని చెప్పారు. ఇది ఇంతకు ముందు లేదన్నారు. మనకు చట్టాన్ని అమలు చేయడానికి ఒక నిర్దిష్ట సంస్థ ఉందని, ఆ సంస్థకు డాక్టర్ ఉమా శంకర్ సీఈవో అన్నారు. ఆయన చాలా మంచి పని చేశారన్నారు. ముఖ్యంగా నియమాలు, నిబంధనలు రూపొందించడంలో ఈ సంస్థ సంస్థలను తనిఖీ చేయడం ప్రారంభించిందని తెలిపారు. ఈ ప్రత్యేక రంగాన్ని దోపిడీ చేసే వారు చాలా మంది ఉన్నారన్నారు. ఎందుకంటే, సేవల అవసరం ఉందని, ప్రైవేట్ రంగంలో ఈ సేవలు సాధారణ ఆసుపత్రులలో అందించబడవన్నారు. సహజంగానే పునరావాస కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయన్నారు. ఈ కేంద్రాలు రోగులను దోపిడీ చేస్తున్నాయన్నారు. కొన్ని పునరావాస కేంద్రాలు సినిమాల్లో చూపించిన మాదిరి చేస్తున్నాయన్నారు.పునరావాస కేంద్రాలకు సరైన నియంత్రణ లేకపోవడంతో కేవలం డబ్బు కోసం రోగులను తీసుకెళ్లి ఆ తర్వాత అక్కడ పడేస్తున్నారన్నారు. చాలా కుటుంబాలు ఈ కేంద్రాలలో ఉంచాలని చూస్తున్నాయని, డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కానీ ఈ కేంద్రాలు అందించే సేవలు దయనీయంగా ఉన్నాయన్నారు. ఇప్పుడు పనులు మరింత క్రమపద్ధతిలో సాగుతాయని, రాబోయే రోజుల్లో క్రమబద్ధీకరించబడతాయని నమ్మకం ఉందన్నారు. అదే సమయంలో వైద్య సంస్థలు, వైద్య కళాశాలలు మానసిక వైద్య సేవలను మెరుగుపరచడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతీ జిల్లాలో దాదాపుగా ఒక వైద్య కళాశాల ఉందన్నారు. ఈ కళాశాలల్లో మానసిక వైద్య విభాగాలు ఉన్నాయన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్, సెకండరీ కేర్ ఆసుపత్రుల్లో నియమించబడిన



మానసిక వైద్యుల సహకారంతో వారి సేవలను జిల్లా మొత్తానికి విస్తరింపజేయడం చాలా ముఖ్యమన్నారు. వైద్య కళాశాలలలో ఈ సేవలను తప్పనిసరి చేశామన్నారు. అనేక మంది విద్యార్థులు వివిధ ఒత్తిళ్ల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడటం చూస్తున్నామన్నారు. అటువంటి విద్యార్థులకు కౌన్సెలింగ్ అవసరమన్నారు. ప్రతి వైద్య కళాశాలలో ఒక ప్రత్యేక ప్రాంతాన్ని కలిగి ఉండటాన్ని తప్పనిసరి చేశామన్నారు. మానసిక రోగులను డిశ్చార్జ్ చేసేటప్పుడు ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు, కుటుంబాలు వారిని వెనక్కి తీసుకోవడానికి ఇష్టపడటం లేదని చెప్పారు. వారిని తిరిగి సమాజానికి పంపేలోపు వారిని ఉంచడానికి గృహాలు అందుబాటులో లేవన్నారు. అందువల్ల,మనం బహుళ రంగాలపై దృష్టి పెట్టాలన్నారు. అప్పుడే ఉత్తమమైన మానసిక వైద్య సేవలను అందించగలుగుతామని తెలిపారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ – తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ఈ సదస్సు నుంచి కొన్ని మంచి సూచనలతో ముందుకు రావడం చాలా ముఖ్యమైనదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాలు పని చేయడానికి, మెరుగైన సేవలను అందించడానికి ఇది ఒక ఆధారమన్నారు.ఈ కాన్ఫరెన్స్‌లో విద్యాపరమైన సెషన్‌లు మానసిక చికిత్స, డి–అడిక్షన్ సేవలు, చైల్డ్ సైకియాట్రీ, పునరావాసం,టెలిసైకియాట్రీ, వృద్ధాప్య సేవలు, నర్సింగ్ హోమ్‌లు మొదలైన మానసిక ఆరోగ్య సంరక్షణ అంశాల స్పెక్ట్రమ్‌ను కవర్ చేశాయి. ఈ చర్చలు సమగ్ర మానసిక ఆరోగ్యాన్ని స్థాపించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి. ఈ కార్యక్రమంలో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ మెంటల్ హెల్త్ అథారిటీ సీఈవో డాక్టర్ అరబింద బ్రహ్మ,ఐపీఎస్ – టీ ఎస్ బీ వైఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ అశోక్ కే అలీంచందానీ, డాక్టర్ నేహా మహేంద్ర గాలా, ఆర్గనైజింగ్ ట్రెజరర్ నరేష్ వడ్లమాని, ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ మిన్హాజాఫర్ నసీరాబడి, ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి విశాల్ ఆకుల, ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర శాఖ కోశాధికారి డాక్టర్ అనిత రాయరాల, గౌరవ సంపాదకులు డాక్టర్ ఫణికాంత్ కొండపర్తి, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సీవోవో అపర్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **అపోలో మెడికల్ కాలేజీ గురించి** అపోలో మెడికల్ కాలేజీ హైదరాబాద్, చిత్తూరులో రెండు మెడికల్ కాలేజీ క్యాంపస్‌లలో పనిచేస్తుంది. హైదరాబాద్ క్యాంపస్ జూన్2017లో ఎంసీఐ నుంచి యూజీ గుర్తింపు పొందింది. 53 సీట్లతో 18 విభాగాలలో పీజీ మెడికల్ కోర్సులను స్థాపించే ప్రక్రియలో ఉంది. చిత్తూరులోని మెడికల్ కాలేజ్ క్యాంపస్ 150 మంది ఎంబీబీఎస్ విద్యార్థులతో 8వ బ్యాచ్‌కి ఆగస్టు 2024లో ప్రవేశం కల్పిస్తోంది. అపోలో గ్రూప్ చిత్తూరు నగరంలో నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇది చిత్తూరులోని సాధారణ ప్రజలకు, భారతదేశంలో విభిన్న విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుంది.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి వెల్లువెత్తుతున్న అభినందనలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో రెండోసారి గెలుపొందిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని నియోజకవర్గ పరిధిలోని పలు సంక్షేమ సంఘాల నాయకులు పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు కలసి అభినందనలు తెలిపే కార్యక్రమం ప్రతిరోజు దానిలో భాగంగా సోమవారం చంపాపేట డివిజన్ సీనియర్ భారస పార్టీ నాయకులు సదానంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# పీఎం అభినందన



ముషీరాబాద్ మేజర్ న్యూస్:బండారు దత్తాత్రేయ హర్యానా గవర్నర్ మనవరాలు జశోధర తనపై పద్య గానం చేసినందుకు ప్రధాన మంత్రి గారు అభినందనలు తెలియజేసారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మనవరాలు జశోధర తన పై ప్రశంసలతో ఒక పద్యాన్ని పఠించడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఆమె మాటలు గొప్ప శక్తికి మూలం అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. జశోధర ప్రధానమంత్రిని ప్రశంసిస్తూ పాడిన ఒక పద్యం వీడియోను గౌరవనీయులైన హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు తన ఖాతాలో పోస్ట్ చేశారు . ఈ వీడియోకు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిస్పందిస్తూ, సృజనాత్మకం మరియు ఆరాధనీయమైనది. ఆమె మాటలు కూడా గొప్ప శక్తికి మూలం. అని సమాధానమిచ్చారు.ఈ మేరకు కైలాస్ నాగేష్ హరియాణా గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు

# ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ బాలల ప్రతిభ



ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ డైరెక్టర్, నృత్యగురువు, అకాడమీ వ్యవస్థాపకులు రేవతి ప్రసాద్ ఆధ్వర్యంలో అకాడమీ శిష్యులు 10 మంది సంప్రాయ నృత్యాలను ప్రదర్శించారు. .ఏపీజే అబ్దుల్ కలాం ఐకాన్ అవార్డులను బాలలకు శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ ప్రదానం చేసి అభినందించారు.అకాడమీ విద్యార్థులు–సమీక్ష,రియా,మంజుల,శ్రేష్ట, బృంద,శరణ్య,ఆర్యా, దీక్షిత,అనిక,యశిక–లు అవార్డులను అందుకున్నారు. '8వ జాతీయ స్థాయి బాల కళోత్సవాలు–2023'(జాతీయ స్థాయి సంగీత,నృత్యపోటీలు)లను శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ(రాజన్నసిరిసిల్లా జిల్లా) వ్యవస్థాకులు డాఎన్..కళాఅశోక్ ఆధ్వర్యంలో నగరంలో.భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం92వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించారు..శెట్టిబలిజ భవనం లోయర్‌ట్యాంక్ బండ్ (ఇందిరాపార్కు )వద్ద ఈ కార్యక్రమం జరిగింది.ఏపీజే అబ్దుల్ కలాం ఐకాన్ అవార్డులను ప్రదానం చేసారు.నృత్యగురువు రేవతిప్రసాద్‌ను, ఆమె శిష్యులను డా.ఎన్.కళా అశోక్ అభినందించారు**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# ద్వారకా నగర్‌లో జరుగుతున్న పనులను పరిశీలించిన కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధి ద్వారకా నగర్ లో కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ , గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్ తో కలిసి పర్యటించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది. పనులు జరుగుతున్న కమ్యూనిటీ హాల్ ప్రజలకు తొందరలో అందుబాటులోకి తీసుకురావాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో ద్వారకా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాల్ రెడ్డి ,వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బిక్కు నాయక్, స్థానిక నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరించిన పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, ప్రోగ్రాం కన్వీనర్ కొల్లి రమావతి గారి ఆధ్వర్యంలో డిసెంబర్ 16,17 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్ధాల కన్వెన్షన్ హాల్లో 30 గంటలపాటు నాన్ స్టాప్ గా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాల బ్రోచర్ ను సాహిత్య అకాడమీ చైర్మన్ (పూర్వ) పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ కత్తి మండ ప్రతాప్ ను మరియు ప్రతాప్ సాహిత్య సేవలను అభినందిస్తు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ శ్రీ శ్రీ కళావేదిక కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్, జాతీయ కార్యదర్శి ఎర్ర సతీష్, సోషల్ మీడియా ప్రతినిధి నల్లా భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహ, యోగిరాజు పుట్టినరోజు వేడుకలు

## ముఖ్య అతిథిగా మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సోషల్‌మీడియా అధ్యక్షుడు యోగిరాజు, నరసింహా పుట్టిన రోజు వేడుకలు శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహా, యోగిరాజుల చేత కేక్‌కట్‌చేయించి, సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ

## ఖరీఫ్ సీజన్ పత్తి సేకరణ సిసిఐ ద్వారా నిర్వహించడం జరుగుతుంది

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- పూడూరులో సాయిబాబా జిన్నింగ్ మిల్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

జిన్నింగ్ మిల్లులో పత్తి తేమ శాతన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

పూడూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్11):రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఖరీఫ్ సీజన్ పత్తి సేకరణ సిసిఐ ద్వారా నిర్వహించడం జరుగుతుంద ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. సోమవారం ఆయన పూడూ రు మండలంలోని సాయిబాబా జిన్నింగ్ మిల్‌లో నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని, వాటికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలకు వెంటనే జమ చేయాలని సూచించారు. జిల్లాలోని తాండూరులో 3, పరిగిలో 3, వికారాబాద్‌లో 3, కోటిపల్లిలో 2, ధారూర్‌లో 1, మార్పల్లిలో 1 చొప్పున మొత్తం 13 కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలును కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇప్పటి వరకు 1613 మంది రైతుల నుండి 32,61,440 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.రైతులు పత్తిని కోసిన వెంటనే మిల్లులకు తరలించకుండా ముందుగా ఆరబెట్టి 8 శాంతం తేమతో తీసుకొచ్చినట్లయితే మద్దతు ధర రూ. 7,020/- లభిస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ సెక్రటరీ పసియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆర్జీని పరిష్కరించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11): ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యా దును పరిష్కరించాలని,ఫిర్యాదులపై జవాబు దారి తనంతో అధికారులు వ్యవహరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ జిల్లా అధికారు లను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ సమస్యల పై పిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి ప్రజల వద్ద నుండి (53) ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారుల తో జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారుకు మేలు కలుగుతుందని తెలిపారు. ముఖ్యం గా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఫిర్యాదు దారుకు ఫిర్యాదు పరిష్కారం అయింది లేనిది స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్‌లో అప్లోడ్ చేయడంతో పాటు అర్జీదారులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా అధికారులు సైతం ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

# చదువుల తల్లికి ఆర్థిక కష్టం...

- బిఎస్సి హార్టికల్చర్ ప్రవేశ పరీక్షలో స్టేట్ సెకండ్ ర్యాంక్
- చెల్లాపూర్ విద్యార్థిని ప్రతిభ
- కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగింపు
- దాతల కోసం ఎదురుచూపు



కూలీ పనులు చేస్తున్న విద్యార్థిని సూర్య.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):చదువుల తల్లికి చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. కుటుంబ పరిస్థితులు కూలీ పనికి వెళ్లేలా చేస్తున్నాయి. కుటుంబం గడవని స్థితిలో పొలం బాట పట్టింది. కుటుంబానికి తోడుగా వ్యవసాయ పనులు చేస్తూ కాలం వెళ్లదీస్తోంది. దాతలు చేయూతనిస్తే చదువుకుంటానని ఆశగా ఎదురుచూస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కుల్కచర్ల మండల పరిధిలోని చేల్లాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి, ఓగాలయ్యకు నాలుగురు సంతానం రెండవ కుమార్తె సూర్య బీఎస్సీ-హార్టికల్చర్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. ఆదిలాబాద్ ఉద్యాన పాల్ టెక్నిక్ కళాశాలలో రెండు సంవత్సరాలు డిప్లమో కోర్స్ పూర్తి చేశారు. డిప్లొమా కోర్సులో కూడా కాలేజ్ టాపర్‌గా నిలిచారు. నవంబర్ 25 న జరిగిన బీఎస్సీ-హార్టికల్చర్ ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్ష పరీక్షలో రాశారు. ఈనెల 5నా విడుదలైన ఫలి తాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. విద్యార్థి సూర్యను ఉద్యాన పాల్ టెక్నిక్ కళాశాల ప్రిన్సి పల్, సిబ్బంది, నాయకు లు, గ్రామస్తులు అభినందించారు.



డిప్లమో కోర్సులో కాలేజ్ టాపర్‌గా బహుమానం అందుకుంటున్న ఫోటో.

★ఉన్నత చదువుల కోసం దాతల కొరకు ఎదురుచూపు..

బీఎస్సీ-హార్టికల్చర్ చదువుకోవడానికి సౌకర్యం కోసం కళాశాల వారు ఏర్పాటు చేసిన వసతి గృహంలో సంవత్సరానికి, వేల రూపాయలు ఫీజులు చెలించలన్నరు. అంతే కాకుండా కాలేజీకి సంబంధించిన ఫీజులకు, సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులకు వేల రూపాయలు చెల్లించామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం ఈ ఫీజులు చెల్లించడానికి అప్పులు చేసి తన కూతురు చదివించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్నత చదువులు కోసం దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటున్నారు.



# 14న కొడంగల్ అభివృద్ధిపై సమావేశం

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 11): ఈ నెల 14న కొడంగల్ అభివృద్ధి, భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలపై మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం కొడంగల్ అభివృద్ధిపై అన్నీ శాఖల అధికారులతో ఈ నెల 14న స్థానిక శ్రీ మంజునాథ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి అన్నీ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్, సయ్యద్ మునీర్ పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో

## అధికారులకు స్వీట్లు పంపిణీ

తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులకు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 11): కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎ.రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంతో కాంగ్రెస్ నాయకులు అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ నాయకులు పాండునాయక్ తదితరులు స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గతంలో కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎవరి కీ కనీసం మంత్రి పదవీ కూడ దక్కలేదని, ఇప్పుడు ఏకంగా సీఎం పదవీ వరించ డంతో అన్నీ వర్గాల ప్రజలు, పార్టీలకతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని

## సన్మానించిన పెద్దేముల్ నాయకులు

పెద్దేముల్,మేజర్‌న్యూస్(డిసెంబర్11):తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని సోమవారం పెద్దేముల్ కాంగ్రెస్ నాయకులు పూలదండలు,శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....తాండూరు నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,నా గెలుపుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని, మి నమ్మకాన్ని వమ్ము చేయను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ధారా సింగ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి,నేతలు అడ్వకేట్ ఎల్లా రెడ్డి,యువ నేత మహిపాల్ రెడ్డి,ఎర్ర బాలప్పా, ఆనందం,డివైనర్సింహులు,బుజ్జమ్మ, పెంటప్ప,కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి

## ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలి

★ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(డిసెంబర్11): పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. పరిగి ఎమ్మెల్యేగా విజయం సాధించిన రామ్మోహన్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో పూలదండలతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,సీనియర్ నాయకులు కనకం మొగులయ్య,మాజీ సర్పంచ్ జోగువెంకటయ్యగౌడ్,పాల్గొన్నారు.



యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆరోగ్య పరిస్థితిని కేటీఆర్ గారితో కలిసి తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బారాస నాయకులు సాయి జన్ శేకర్, కొత్త రామారావు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

## ★ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11): 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న వారందరిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ వారీగా విస్తృతస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం పట్ల సీఈఓ జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. ఇదే తరహాలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటి నుండే అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

# కీసర సర్పంచ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి

- దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేయాలి
- బండారి శ్రీనివాస్ రెడ్డి ( బి.జె.పి కీసర శాఖ అధ్యక్షులు)
- ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అంద జేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస (డిసెంబర్ 11): కీసర సర్పంచ్ మాధురి వెంకటేష్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చి 45 రోజులు గడుస్తున్నా ఆమె పై ఎటువంటి సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారని, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల కీసర గ్రామ బిజెపి అధ్యక్షులు బండారి శ్రీనివాస్ రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఈ మేరకు ప్రజావాణిలో ఈ విషయాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం దృష్టికి తీసుకు వెళ్లారు. కీసర గ్రామ పంచాయతీలో రూ.66,13,867(అరవై ఆరు లక్షల,పదమూడు వేల, ఎనిమిది వందల అరవై ఏడు రూ.ల నిధులను దుర్వినియోగం చేసిన సర్పంచి నాయకపు మాధురి వెంకటేష్ నుంచి తక్షణమే ఆ నిధులను రికవరీ చేసి, చట్టరీత్యా తక్షణం చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ గౌతం ను కోరారు. ఇందుకు సంభందించిన వినతి పత్రాన్ని సమర్పించారు. దానికి సంభందించిన వివరాలు శ్రీనివాస్ రెడ్డి మీడియాకు విడుదల చేస్తూ, 2023 అక్టోబర్ 20న కీసర సర్పంచ్ కు జిల్లా అదనపు కలెక్టర్ షోకాజ్ నోటీసు (నెంబరు :ఎస్.సి.ఎన్., ఏసిఎల్ బి/యు.ఎల్.బి/5255/2023, తేదీ. 20-10-2023) ఇచ్చారని, దీనిపై ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని కూడా కోరారని, (2019-2020 లలో కీసర గ్రామ పంచాయితీలో జరిగిన ప్రజాధనం దుర్వినియోగంపై ) సదరు సర్పంచ్ ఇప్పటి వరకు స్పందించ లేదన్నారు. జరిగిన ఇంత పెద్ద కుంభకోణం లో రూ. 66,13,867 లు ప్రభుత్వానికి చెల్లించాలని కూడా ఆ షోకాజ్ నోటీసు లో అధికారులు పేర్కొన్నారని, అయినా ఇప్పటి వరకు ఉలుకూ పలుకూ లేనందున సదర్ సర్పంచ్ ను వెంటనే సస్పెండ్ చేసి, దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేయాలని శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

## జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు

### ★జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (డిసెంబర్11): జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు ఆకతాయిలా చేత ఏదైనా ఇబ్బందులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటా మన్నారు. కళా శాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్‌పై షీ టీమ్‌లు, కళజాత బృందాల ద్వారా అవ గాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేసి జిల్లాలోని విద్యార్థులకు, బాలికలకు, మహి ళలకు అవగా హన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.జిల్లాలో నిరంతరం షీ టీమ్ అధికారులు హాట్ స్పాట్స్‌లు, రైల్వే స్టేషన్‌లు, బస్ స్టేషన్‌లు ముఖ్యమైన చౌరస్తాల లో మఫ్టీ డ్రస్‌లో ఉండి నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రత కు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా షీ టీమ్ అధికారిని ఇన్స్పెక్టర్ ప్రమీలను నేరుగా సంప్రదించడానికి 8712670063 నెంబ ర్‌ను కాల్ చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

### ★ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటా మని కుల్కచర్ల గ్రామ పంచా యతీ కార్యదర్శి శ్రీనివాసడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో అనుమతి లేకుండా ఇళ్లను నిర్మిస్తున్న పలువురికి గ్రామ పంచాయతీ ద్వారా నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల్కచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టరాదని అన్నారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన మురుగునీటి కాల్వలపై నిర్మాణాలు చేయరాదని అన్నారు. రోడ్డుకు 50పీట్ల దూరంలో డబ్బాలు గ్రామ పంచాయతీ అనుమతిలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమించే వారిపై గ్రామ పంచాయతీ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమణించి గ్రామ పంచాయతీకి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది. పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్



మంత్రి సీతకక్కకు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన దనసరి అనసూయ సీతక్కను గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ అఫిస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం సితక్కకు అందించిన ఎంపీటీసీ దంపతులు గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ కౌన్సిలర్ గోగుల సరిత, ద్వారకా మయి ప్రెసిడెంట్ సుమతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కేసులో ఎత్తివేయడం హర్షణీయం

### జేఏసీ నాయకుడు రెడ్డి శ్రీనివాస్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 11): తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయడం హర్షణీయా మని ఓయూ జేఏసీ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఉద్యమకారులపై వలసవాదులు అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యమకారులపై కేసులు ఎత్తివేస్తామని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు.

## కేరెల్లి గ్రామంలో గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):

మండలం పరిధిలోని కేరెళ్ళి గ్రామంలో జరిగిన టి.జనార్ధన్ రెడ్డి నూతన గృహ ప్రవేశానికి సోమవారం వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వారి సతీమణి సబితా హాజరయ్యారు. వారు తమ ఇంటిలోకి సాధనంగా అర్హానించారు. ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు.